## మన ఇసుక వాహనం సేవలు షురూ



- ఆన్ లైనులో బుకింగ్ చేసుకున్న 24 గంటలోపు ఇంటి వద్దకే ఇసుక
- అక్రమ ఇసుక రవాణాను అరికట్టడానికి ప్రభుత్వం వినూత్న మార్పులు

2



# మనం





## నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం । 4 । ఫిబ్రవరి । 2026 పేజీలు: 5



## మహిళలను కోటీశ్వర్లుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



2

- పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ

# ఖరారైనా కామారెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ అభ్యర్థులు



- అభ్యర్థులకు 'బీ-ఫామ్'లు అందజేసిన షబ్బీర్ అలీ, డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్,

కామారెడ్డి, ఫిబ్రవరి 3 ( మనం న్యూస్ ): కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల పోరులో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కలిసి పోటీ చేయు అభ్యర్థులకు పార్టీ తరపున 'బీ-ఫామ్'లను అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ., పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికే ప్రాధాన్యతనిచ్చామని పేర్కొన్నారు. అభ్యర్థులందరూ విభేదాలను పక్కన పెట్టి, ఒకే తాటిపైకి వచ్చి సమిష్టి కృషితో మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవాలి. ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ విజయం దిశగా అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు

**వార్డుల వారీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితా..**

1వ వార్డ్ గడ్డమీది రాని మహేష్, 2వ వార్డ్ ధరావత్ మోతిలాల్, 3వ వార్డ్ మసూద్ అలీ, 4వ వార్డ్ షేక్ జావిద్, 5వ వార్డ్ తహసీన్ ఉన్నిసా ( లడ్డు), 6వ వార్డ్ నీట్టు గంగాధర్, 7వ వార్డ్ నర్సోల్ల శిరీష మహేష్, 8వ వార్డ్ గంప ప్రసాద్, 9వ వార్డ్ వనిత ఉర్దొండ రవి, 10వ వార్డ్ నీలం కళావతి రమేష్, 11వ వార్డ్ బండారి లావణ్య రాజిరెడ్డి, 12వ వార్డ్ ధర్పల్లి రజిత

-మిగతా 2లో

## గ్రామీణ క్రీడాకారులకు సీఎం కప్ ఒక వరం




2

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ - 2025 క్రీడా పోటీలు కామారెడ్డి నియోజకవర్గ స్థాయిలో ఫిబ్రవరి 4, 5 తేదీలలో జరగనున్నాయి. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ అనుమతితో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి తెలిపారు. ఈ పోటీల్లో అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో వంటి విభాగాల్లో క్రీడలు నిర్వహించనున్నారు.

## సీఎం కప్ - 2025 ఏర్పాట్లపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం



3



## మహిళలను కోటీశ్వర్లుగా చేయడమే
# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం:**
**- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి**
**- ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ**

ఇందల్వాయి, ఫిబ్రవరి 3 (మనం న్యూస్): మోపాల్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి మోపాల్ మండలంకు చెందిన 104 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన నేపథ్యంలో పేదలకు తోడుగా వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం అప్పులు చేసి తెలంగాణను దివాళా తీసిందని విమర్శించారు. వృద్ధులకు త్వరలోనే పెన్షన్ ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారని గుర్తు చేశారు. బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు, రైతు భీమా, రైతు భరోసా, రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి పథకాల ద్వారా పేదలు ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక శక్తివంతతకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వ లక్ష్యం కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా తీర్చిదిద్దడమేనన్నారు. ఇందిరామహిళా శక్తి కింద డ్రాక్వా గ్రూపులు సిండికేట్గా ఏర్పడి బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకిస్తే నెలకు రూ.70,000 ఆదాయం వచ్చే అవకాశమున్నట్లు వివరించారు. రైతును రాజును చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రైతులకు ఉచిత కరెంట్, రైతుభరోసా, రుణమాఫీ వంటి పథకాలు కొనసాగుతున్నాయన్నారు. బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు లేకపోవడం ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల సమయంలో రాముడి పేరు తెరపైకి తెచ్చి ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ముప్పాగంగా రెడ్డి, పీసీసీ డెలికెట్ శేఖర్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్ లు మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సిబ్బంది పాల్గొన్నారు.

## ఖరారైనా కామారెడ్డి మున్సిపల్
# కాంగ్రెస్ అభ్యర్థులు

**మొదటి పేజీ తరువాయి**

మధు, 13వ వార్డ్ కొత్తపల్లి లలిత చిట్టి, 14వ వార్డ్ రామ్ శెట్టి ఆర్షిత భూపతి, 15వ వార్డ్ వనిత సూరోజ్ రామ్మోహన్, 16వ వార్డ్ చాట దీక్షిత వంశీ, 17వ వార్డ్ ఆకుల కృష్ణ వివేక్, 18వ వార్డ్ పుట్నాల శ్రీనివాస్, 19 వ వార్డు గుడుగుల సవిత శ్రీనివాస్, 20వ వార్డ్ కళ్లెం సావిత్రి సత్యం, 21వ వార్డ్ తాటి లావణ్య ప్రసాద్, 22వ వార్డ్ ఆఫీసు సుల్తానా సిద్ధిక్, 23వ వార్డ్ సుల్తానా బేగం యూనిస్, 24వ వార్డ్ మహమ్మద్ అబ్దుల్ వాజిద్, 25వ వార్డ్ పద్మ రామ్ కుమార్ గౌడ్, 26వ వార్డ్ పోదర్ల రాజు, 27వ వార్డ్ ముదాం ప్రముఖ నవీన్, 28వ వార్డ్ మహమ్మద్ జమీరుద్దీన్, 29వ వార్డ్ మహమ్మద్ అంజద్, 30వ వార్డ్ సహిం ఫాతిమా మజీద్, 31వ వార్డ్ పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్, 32వ వార్డ్ అఖిల గ్యార సాయిలు, 33వ వార్డ్ ముప్పారప్పా ఆనంద్, 34వ వార్డ్ మమత చంద్రశేఖర్, 35వ వార్డ్ నెట్టు వినోద వెంకట్రావు, 36వ వార్డ్ పంపరి శ్రీనివాస్, 37వ వార్డ్ నీట్టు కృష్ణ మోహన్ రావు, 38వ వార్డ్ రంగ మాధవి రమేష్ గౌడ్, 39వ వార్డ్ జూలూరి సుధాకర్, 40వ



వార్డ్ జమాల్పురి కైరిక సుభాషిని సుధాకర్, 41వ వార్డ్ కాళ్ల రాజమణి గణేష్, 42వ వార్డ్ కుబ్ర ఫాతిమా అతీక్, 43వ వార్డ్ సోమన్న గారి రాజు, 44వ వార్డ్ పార్శి సరిత ధనుంజయ్, 45వ వార్డ్ ఆకుల అభిమన్యు, 46వ వార్డ్ కోయల్కర్ కన్నయ్య, 47వ వార్డ్ మెట్టు స్నేహ రాజ్ కిషోర్, 48వ వార్డ్ ఫెరోస్ సుల్తానా అన్వర్, 49వ వార్డ్ మహమ్మద్ ఇసాక్ షేరులను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, టీ పీసీసీ జనరల్ సెక్రెటరీ ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు పండ్లరాజు మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులకు సీఎం కప్ ఒక వరం

**- కామారెడ్డి నియోజకవర్గ స్థాయిలో రెండు రోజులపాటు పోటీలు.**
**- అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో వంటి విభాగాల్లో క్రీడలు.**

కామారెడ్డి, ఫిబ్రవరి 03 ( మనం జిల్లా ప్రతినిధి ): కామారెడ్డి జిల్లా కేంద్రంలో గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ - 2025 క్రీడా పోటీలు కామారెడ్డి నియోజకవర్గ స్థాయిలో ఫిబ్రవరి 4, 5 తేదీలలో జరగనున్నాయి. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ అనుమతితో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి తెలిపారు. ఈ పోటీల్లో అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో వంటి విభాగాల్లో క్రీడలు నిర్వహించనున్నారు.

**పోటీల షెడ్యూల్ మరియు వేదిక**

ఫిబ్రవరి 4వ తేదీన అథ్లెటిక్స్, వాలీబాల్ వేదిక ఇందిరాగాంధీ స్టేడియం కామారెడ్డి, సమయం ఉదయం 9 గంటలకు. ఫిబ్రవరి 5వ తేదీన కబడ్డీ, ఖోఖో వేదిక





జడ్పీహెచ్ఎస్ (బాయ్స్), కామారెడ్డి లో ఉదయం 9 గంటలకు నిర్వహించబడును. నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఫిబ్రవరి 9 నుంచి 12 వరకు జరిగే జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపిక చేసి పంపనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామీణ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మన ఇసుక వాహనం సేవలు షురూ

**- ఆన్ లైనులో బుకింగ్ చేసుకున్న 24 గంటలోపు ఇంటి వద్దకే ఇసుక**
**- అక్రమ ఇసుక రవాణాను అరికట్టడానికి ప్రభుత్వం వినూత్న మార్పులు**

ధర్పల్లి, ఫిబ్రవరి 03 ( మనం న్యూస్ ): ధర్పల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని వినియోగించుకోవాలని ఎమ్మార్వో టి శాంత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ., నూతన విధానం అమలుకు సంబంధించిన ఏర్పాట్లపై సమక్ష జరిపారు. మన్యువల్ విధానానికి స్వస్తి పలుకుతూ ఇకనుంచి పూర్తిగా ఆన్లైన్ విధానంలోని ఇసుక బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. జిల్లాలో ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టినందున పూర్తి స్థాయిలో అయ్యేలా మండల అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ఇసుక అవసరమైన వారందరూ అను లైన్ బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. మన ఇసుక వాహనం యాప్ ద్వారా ఆన్ లైన్ లో ఇసుక బుకింగ్ విధానంతో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా వినియోగదారులకు మరింత పరదర్శకంగా నేరుగా ఇసుక అందుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కోసం లబ్ధిదారులకు విలేజ్ పండు కింద ఒక్క ఇసుక ట్రాక్టర్ లోడ్ కు కేవలం రూ. 612 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇతర గృహ నిర్మాణదారులకు రూ. 1,173 చెల్లించాలన్నారు. ఆన్ లైన్ ద్వారా పేమెంట్ చేయాలని అయితే ఇసుక తరలింపు కోసం వినియోగదారులే ట్రాక్టర్ ను సమకూర్చుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే కూలీల ద్వారానే లోడింగ్ చేయాలి జెసిబి, డోజర్లు వంటి యంత్రాలను వినియోగించకూడదని స్పష్టం చేశారు.



**ఇసుక బుకింగ్ ఇలా...**

స్మార్ట్ ఫోన్ ఉన్న వినియోదారులు ప్లేస్టోర్ నుంచి మన ఇసుక వాహనం యాప్ డౌన్లోడ్ చేసుకుని నేరుగా ఇసుక బుకింగ్ చేసుకోవచ్చని ఎమ్మార్వో టి శాంత తెలిపారు. ఆ వివరాలు పంచాయతీ కార్యదర్శికి చేరుతాయని, ఆయన వాటిని పరిసరించి మాకు పంపుతారన్నారు. ఇసుక పరిమాణానికి అనుకూలంగా యూపీఐ ద్వారా చెల్లింపు ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం డిజిటల్ విధానంలో క్యూఆర్ కోడ్ ద్వారా అనుమతి మంజూరు చేస్తారని తెలిపారు. స్మార్ట్ ఫోన్ లేనివారు గ్రామపంచాయతీ కార్యదర్శిని సంప్రదించి వారి లాగిన్ ద్వారా ఇసుక బుకింగ్ చేసుకోవచ్చన్నారు.

# సీఎం కప్ - 2025 ఏర్పాట్లపై
# జిల్లా స్థాయి కమిటీ సమావేశం





కామారెడ్డి, ఫిబ్రవరి 03 ( మనం జిల్లా ప్రతినిధి ): కామారెడ్డి జిల్లా కేంద్రంలో సీఎం కప్ - 2025 కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అనుమతితో మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ విక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం కప్ - 2025 క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించిన తేదీలు, వివిధ స్థాయిలు, క్రీడా ప్రదేశాలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో మంగళవారం నుండి నుంచి శనివారం వరకు, జిల్లా స్థాయిలో ఈ నెల 09 నుంచి 14 వరకు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, సీఎం కప్ - 2025 ను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు, క్రీడా సంఘాలు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన ఏర్పాట్లు వేగవంతం చేయాలని సూచించారు.

**నిర్వహించే క్రీడాంశాలు**

అథ్లెటిక్స్, వాలీబాల్, సాఫ్ట్బాల్, విలువిద్య, కబడ్డీ, బ్యాడ్మింటన్, ఖో-ఖో, చెస్, కరాటే, కుస్తీ, బేస్బాల్, యోగా, నెట్బాల్, హాకీ, ఫుట్బాల్. ఈ సమావేశంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా అడిషనల్ ఎస్.కె. స్టాఫ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతినిధి హీరాలాల్, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. జైపాల్ రెడ్డి, వివిధ క్రీడా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




## బాలల రక్షణ సమిష్టి బాధ్యత

**చిల్డ్రన్ హోంలలో న్యాయసేవల తనిఖీలు**

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి. నాగరాణి.**



కామారెడ్డి, ఫిబ్రవరి 03 ( మనం న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి. నాగరాణి గురువారం బాల సదన్ (హరిజనవాడ)తో పాటు ఇండియన్ జిప్సీ ట్రస్ట్ చిల్డ్రన్ హోమ్ (భవానిపేట్)లను సందర్శించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా బాల సదన్లో సంరక్షణలో ఉన్న చిన్నారులతో ప్రత్యేకంగా సమావేశమై వారి జీవన పరిస్థితులు, ఆరోగ్యం, మానసిక స్థితి, విద్య అవసరాలపై చర్చించారు. పిల్లల భద్రత, హక్కుల పరిరక్షణ దృష్ట్యా వసతి సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, విద్యా - ఆరోగ్య సేవలను పరిశీలించి, వారికి అందుబాటులో ఉన్న చట్టపరమైన రక్షణలపై వివరించారు. బాలల రక్షణ మనందరి సంయుక్త బాధ్యత అని పేర్కొంటూ, సమాజం మొత్తం పిల్లల భద్రతకు బాధ్యత వహించాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం వంటగది, నివాస గదులు, పరిశుభ్రత, ఆరోగ్య - భద్రతా ప్రమాణాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఏ. ప్రమీల, ప్రొటెక్షన్ ఆఫీసర్లు సంతోష్, నీరజ, ఎక్సటెన్షన్ ఆఫీసర్, బాల సదన్ సిబ్బంది, ఇండియన్ జిప్సీ ట్రస్ట్ ప్రతినిధులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



## రుద్రూర్‌లో సయ్యద్ మహ్మద్ జమాలుద్దీన్ ఉర్సు

రుద్రూర్, ఫిబ్రవరి 3 (మనం న్యూస్) : రుద్రూర్ మండల కేంద్రంలో సయ్యద్ మహ్మద్ జమాలుద్దీన్ జనేమాన్ జన్నతి ఉర్సు ఉత్సవాల సందర్భంగా మంగళవారం ప్రధాన వీధుల గుండా ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో గుర్రాల నృత్యాలు ఆకట్టుకున్నాయి. బుధవారం దీపారాధన, గురువారం కవ్వాలి, అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆర్గనైజర్లు తెలిపారు. ఎస్త్సై సాయన్న ఆధ్వర్యంలో పోలీసులు ఊరేగింపులో బందోబస్తు ఏర్పాటు చేశారు.



## సీఎం కప్ కబడ్డీ పోటీల్లో మౌలాలి తాండ జట్టు విజయం



రెంజల్, ఫిబ్రవరి 3 (మనం న్యూస్): సీఎం కప్ మండల లెవల్ లో జరిగిన కబడ్డీ పోటీలలో రెంజల్ మండలంలోని మౌలాలి తాండ గ్రామానికి చెందిన జట్టు అద్భుత ప్రదర్శనతో మొదటి బహుమతిని దక్కించుకుంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి జట్లు ఉత్సాహంగా పాల్గొన్న ఈ పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. ఫైనల్ పోటీలో దూకుడుగా ఆడిన మౌలాలి తాండ జట్టు తొలి కప్పును సొంతం చేసుకోగా, తాడ్బిలోలి గ్రామ జట్టు రెండవ బహుమతిని దక్కించుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశోక్, ఎంఈవో ఆంజనేయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొని విజేత జట్టును అభినందించారు. గ్రామీణ క్రీడలకు ఇలాంటి పోటీలు కొత్త ఉత్సాహాన్ని తీసుకువస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## విద్యార్థుల ప్రతిభకు భారీ ప్రోత్సాహం

**- శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నగదు బహుమతుల ప్రకటన.**

రెంజల్, ఫిబ్రవరి 3(మనం న్యూస్): శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ఆధ్వర్యంలో రెంజల్ గ్రామంలోని పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో భారీ నగదు బహుమతులను ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన విద్యార్థికి అయిదు లక్షల రూపాయలను, జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన విద్యార్థికి రెండు లక్షల రూపాయలను అసెంబ్లీ స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన విద్యార్థికి ఒక లక్ష రూపాయలను మండల స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన విద్యార్థికి పది వెయ్యిలా రూపాయలను,నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెంజల్ గ్రామ సర్పంచ్ తిరుపతి లలిత బుజ్జి, ఎంఈఓ ఆంజనేయులు, పాఠశాల సిబ్బంది మరియు శ్రీరామ్ లైఫ్ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని చదువులో ప్రతిభ కనబరిస్తే ఇలాంటి ప్రోత్సాహాలు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తాయని కార్యక్రమంలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.



# ఎల్లారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ



ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 3 ( మనం న్యూస్ ): ఎల్లారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థులను మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో మీడియా సమావేశం నిర్వహించి అభ్యర్థులను ప్రకటించి బి ఫామ్ లు అందచేశారు 1వ వార్డు తుమ్మల గాయత్రి శ్యామ్ సుందర్, 2వ వార్డు అభ్యర్థి గా మంచిర్యాల మహేశ్వరి విద్యాసాగర్, 3వ వార్డు నుండి కౌసర్ ఉన్నిసా రఫిక్, 4వ వార్డు నుండి దుంపల మంజుల శంకర్, 5 వ వార్డు నుండి చంద్రయ్య ఆట్కారి, 6 వ వార్డు నుండి సయ్యద్ గఫ్ఫార్, 7వ వార్డు నుండి భాగ్యవతి మత్తమాల, 8వ వార్డు నుండి నునుగొండ శ్రీనివాస్, 9వ వార్డు నుండి గాదె తిరుపతి, 10వ వార్డు నుండి పద్మ శ్రీకాంత్, 11వ వార్డు నుండి రొడ్డ స్వప్న సాయిరాం, 12వ వార్డు నుండి ఎరుకల దశరథంలు కాంగ్రెస్ పార్టీ నుండి పోటీలో ఉంటారని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ., గత రెండేళ్లుగా ఎల్లారెడ్డి పట్టణంలో అభివృద్ధి, ప్రణాళికలను వివరిస్తూ, ఎల్లారెడ్డి పట్టణ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ తాము చేసిన అభివృద్ధి పనులను ప్రజలముందు ఉంచారు. మాటలు కాకుండా, చేతల్లో చూపిస్తున్నట్లు కోట్లాది రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులే ఇందుకు నిదర్శనమని, రెండేళ్లల్లో నూతన బస్టాండ్ నిర్మాణం పూర్తి చేసి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశామని, డ్రైనేజిలు, సీసీ రోడ్ల నిర్మాణం, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ని ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చి పేదలకు మెరుగైన వైద్యం, అందేలా కృషిచేశామని, యువతకు ఉపాధి కల్పించేలా, ఐటిఐలో అడ్వాన్స్డ్ టెక్నాలాజి సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు పట్టణానికి ఐకాన్ గా పెద్ద చెరువు కట్టపై మినీ ట్యాంక్ బండ్ సుందరికరణ చేస్తున్నామని 100 ఎకరాల్లో అర్బన్ పార్క్ ఏర్పాటు చేసినట్లు 300 వందల డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేద ప్రజల సొంతిటి కలను సహకారం చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో నూతన మున్సిపల్ భవన నిర్మాణం, భారీ షాపింగ్ కాంప్లెక్స్ భవన నిర్మాణం, ఎల్లారెడ్డి ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలని అయన ప్రజలను కోరారు

---

# శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాల ఆధ్వర్యంలో సప్తశక్తి సంగం కార్యక్రమం

బాల్కొండ, ఫిబ్రవరి 3( మనం న్యూస్): బాల్కొండ నియోజకవర్గం భీమ్గల్ పట్టణం లోని శ్రీ సరస్వతీ విద్యా మందిర్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో మంగళవారం సప్తశక్తి సంగం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలలో చదవచున్న 5 వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థుల యొక్క మాతృమూర్తులు70 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వక్తగా విచ్చేసిన గిరిజా గాయత్రి (ప్రభుత్వ ఉపాధ్యాయురాలు (భౌతిక శాస్త్రము) నిజామాబాద్ ఖిల్లా హైస్కూల్) మాట్లాడుతూ స్త్రీ యొక్క సప్తశక్తులను (కీర్తి, శ్రీ, వాక్కు, స్మృతి, మేధా, ధృతి, క్షమ మొదలైనవి సప్తశక్తి అంశాలు) మరియు పంచ పరివర్తిన్ అంశాలపై ( 1. కుటుంబ ప్రబోధన్. 2. పర్యావరణ పరిరక్షణ. 3. సామాజిక సమరసత.4. స్వదేశీ భావాన్ని పెంపొందించడం.5. పౌర విధులు.) అవగాహన కల్పించడం జరిగింది.

అలాగే ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఆమెటి కళావతి (గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు జిల్లా పరిషత్ హై స్కూల్ జాగిర్యాల్) మాట్లాడుతూ భారతదేశ ఉన్నతిలో మహిళల యొక్క పాత్ర సమాజాభివృద్ధిలో, పిల్లలను పెంచడంలో మహిళల యొక్క బాధ్యతను వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో 7వ తరగతి విద్యార్థిని యం. తన్విత రుద్రమదేవి యొక్క గొప్పతనాన్ని వేషాధారణలో రూపంలో ప్రదర్శించారు.

ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు డాక్టర్ జి. బసంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి వక్తగా విచ్చేసిన గిరిజా గాయత్రిని, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమెటి కళావతిని, పాఠశాల మాతృభారతి సభ్యురాలు పర్రే అర్చనని సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాలలో పనిచేసే మాతాజీలు పి. మంజుల, బి స్వర్ణ, డి స్రవంతి, డి.జ్యోత్స్న, పి శిరీష, యం .రమ్య, కె. రజిత, ఈ. సంధ్య, యం. నవనీత, యం.దివ్య మాతృభారతి సహ్ సంయోజక్ ముష్కం వెన్నెల మరియు విద్యార్థుల యొక్క మాతృమూర్తులు (తల్లులు) విద్యార్థులు పాల్గొన్నారు.




---



## పంచాయతీ భవనానికి స్థలం కేటాయిస్తాం

**– ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థసింహారెడ్డి**

నాగిరెడ్డిపేట్, ఫిబ్రవరి 3 ( మనం న్యూస్ ): నాగిరెడ్డిపేట మండలం అక్కంపల్లి లో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థలం కేటాయిస్తామని ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థసింహారెడ్డి హామీ ఇచ్చారు. తాసిల్దార్ రాజేశ్వర్ అద్వేరంలో గ్రామాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ పంచాయతీ భవనానికి స్థలం లేనందున ప్రభుత్వ స్థలం కేటాయిస్తామని చెప్పారు. అందులో పంచాయతీ భవనం నిర్మించుకోవాలని సూచించారు.

## రామక్క పల్లి లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నాగిరెడ్డిపేట్, ఫిబ్రవరి 3 ( మనం న్యూస్ ): నాగిరెడ్డిపేట మండలంలోని రామక్కపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు కట్ట వసంత, కట్ట బాలయ్య లకు మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. అచ్చాయిపల్లి గ్రామ సర్పంచ్ బెస్త సాయిలు ఈ చెక్కులను బాధితులకు అందజేశారు. ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన ఈ నిధులు వైద్య ఖర్చుల నిమిత్తం బాధితులకు ఎంతో ఊరటనిస్తాయని పేర్కొన్నారు.



## పిహెచ్సిని సందర్శించిన డా. పి. నర్సింగ్ చౌహన్

నాగిరెడ్డిపేట్, ఫిబ్రవరి 3 ( మనం న్యూస్ ): ఉపజిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. పి. నర్సింగ్ చౌహన్ గారు పీహెచ్సీని సందర్శించారు. అన్ని పరామితులను సమీక్షించి ప్రభుత్వ ప్రసవ్వాలని పెంచేలా సూచనలు ఇచ్చారు. ఈ సందర్శనలో ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సిబ్బంది, అన్ని ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు, వైద్యాధికారి డా. సృజన్ కుమార్ పాల్గొన్నారు







# ఆర్కే కళాశాలలో ద్రోణాచార్య అవార్డీ నాగపురి రమేష్కు సన్మానం

**- తెలంగాణ రాష్ట్రంలో తొలి ద్రోణాచార్య అవార్డు అందుకున్న రమేష్**
**- స్టాండింగ్ లాంగ్ జంప్లో గోల్ మెడల్ సాధించిన సాయి శ్రేష్ఠకు సన్మానం.**

కామారెడ్డి, ఫిబ్రవరి 03 ( మనం న్యూస్ ): కామారెడ్డి పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో నేషనల్ జూనియర్ అథ్లెటిక్స్ చీఫ్ కోచ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్ను ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్రంలో తొలి ద్రోణాచార్య అవార్డు అందుకున్న రమేష్, అనేక గ్రామీణ పేద విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దినందుకు గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతోపాటు ఆటల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలని, ఆటలు శారీరక, మానసిక ఆరోగ్యానికి తోడ్పడటమే కాక భవిష్యత్ ఉద్యోగాలకు కూడా ఉపయోగపడతాయని తెలిపారు. ఆర్కే కళాశాలలో సీఈవో, కామారెడ్డి అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ., రమేష్ సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొని, కళాశాలకు విచ్చేసి విద్యార్థులను ప్రోత్సహించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్లో 8 ఏళ్ల విభాగంలో స్టాండింగ్ లాంగ్ జంప్లో గోల్ మెడల్ సాధించిన సాయి శ్రేష్ఠను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రాజ గౌడ్, కోచ్లు శివ, సాయి కృష్ణ, ప్రిన్సిపల్స్ నవీన్, గోవర్ధన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఆశా కార్యకర్తల సమ్మె నోటీసు అందజేత

రుద్రూర్, ఫిబ్రవరి 3 (మనం న్యూస్) : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి, 29 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని ఈనెల 12న కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో ఆశా కార్యకర్తలందరూ పాల్గొననున్నామని మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో రుద్రూర్ పీహెచ్ సీలో మెడికల్ ఆఫీసర్ ఆయేషా సిద్దిఖా కు ఆశా కార్యకర్తలు సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ మండల కార్యదర్శి వాణి, యూనియన్ నాయకులు ప్రవళిక, ప్రేమల, గంగామణి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక డంపును స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు

**- పోలీసుల సమాచారంతో ఇసుక డంప్ స్వాధీనం**

ఇందల్వాయి, ఫిబ్రవరి 3 (మనం న్యూస్): ఇందల్వాయి మండల పరిధిలోని కేకే తండా ప్రాంతంలో ఇసుక అక్రమంగా డంపు చేశారని నమ్మదగిన సమాచారం మేరకు ఇందల్వాయి పోలీసులకు సమాచారం అందగా స్థానిక పోలీసులు ఇందల్వాయి ఇన్చార్జి తాసిల్దార్ శాంత కుమారికి సమాచారం అందించగా ఆమె ఆదేశాల మేరకు కేకే తండాలో అక్రమంగా నిలువచేసిన ఇసుకను స్వాధీనం చేసుకోవడం జరిగిందని స్థానికులు తెలిపారు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంఘటన స్థలానికి చేరుకొని అక్రమంగా నిలువచేసిన ఇసుకను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని రెవిన్యూ అధికారులు తెలిపారు, ఈ మేరకు ఇసుక అక్రమంగా డంపు చేసిన నాలుగవ వార్డు సభ్యుడు సంతోష్ పై చర్యలు తీసుకుంటామని రెవిన్యూ అధికారులు తెలిపారు.



## అధైర్యపడొద్దు... అండగా ఉంటా

**- అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే**
**- బాధిత కుటుంబాన్ని ఓదార్చిన గంప గోవర్ధన్**



బిక్కనూరు, ఫిబ్రవరి 3 ( మనం న్యూస్ ): అధైర్యపడొద్దు... అండగా ఉంటానని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తెలిపారు. బిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన తన బాల్య మిత్రుడు మల్లేష్ గంగారెడ్డి మాతృమూర్తి మల్లేష్ బుచ్చి రాజవ్వ (93) మంగళవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ బస్వాపూర్ చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతురాలితో తనకున్న అనుబంధాన్ని గుర్తుకు చేసుకొని కంటతడిపెట్టారు. అంత్యక్రియలు పూర్తి అయ్యేవరకు ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్యమిత్రుడు గంగారెడ్డిని ఓదార్చి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మల్లేష్ మల్లారెడ్డి, కర్నాల మల్లేశం, గొల్ల మల్లేశం, రాజిరెడ్డి, పోచమైన రాజయ్య, మద్ద లింగం, మల్లేష్ యాదవరెడ్డి, కుమ్మరి పండరి, తదితరులు పాల్గొన్నారు.